


# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

సోమవారం,
నవంబర్ 4, 2024

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 8 వెల 4/-



## రాహుల్ పర్యాటన గంటే..

ఎన్నికల బిజీ షెడ్యూల్‌లోనూ కులగణన సదస్సుకు..: మహేశ్ గౌడ్



## వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ అవసరం లేదు: మంత్రి నారాయణ

విశాఖలో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష

300 గజాలలోపు గృహాలకు సులువుగా అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు




## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

తొలి రోజు గవర్నర్ ప్రసంగం.. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు

### బీసీ కులగణనకు

# డెడికేటెడ్ కమిషన్



నేడే ఏర్పాటు చేయాలని అధికారులకు సీఎం ఆదేశం

హైకోర్టు ఉత్తర్వుల నేపథ్యంలో మంత్రులతో ముఖ్యమంత్రి భేటీ

కమిషన్ ఏర్పాటుకు నిర్ణయం.. చైర్మన్, ముగ్గురు సభ్యులు!

చిత్తశుద్ధితో ఉన్నామన్న రేవంత్.. 6 నుంచి రాష్ట్రంలో కులగణన


హైదరాబాద్, నవంబరు 3 : రాష్ట్రంలో బీసీ జనాభా గణనకు సంబంధించి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. బీసీల లెక్కలు తీసేందుకు బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. సోమవారంలోగా కమిషన్‌ను ఏర్పాటు చేసి అందుకు సంబంధించిన జీవో జారీ చేయాలని

(మిగతా 2వ పేజీలో)

# అనుమతుల్లేకుండా టెండర్లు ఎలా పిలిచారు?

### మత్స్యకారుల జీవితాల్లో మట్టికొట్టిన సర్కార్: కేటీఆర్

హైదరాబాద్, నవంబరు 3 : "అవినీతి జరిగిందని బురదజల్లి.. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టిన మీరు.. సీతారామ ఎత్తిపోతల పథకానికి అనుమతి లేకుండానే రూ.1074కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారు?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు.. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన నిలదీశారు. కాగా.. తెలంగాణలోని మత్స్యకారుల జీవితాల్లో రేవంత్ సర్కార్ మట్టికొట్టిందని, కాంగ్రెస్ పాలనలో పథకాలను నామరూపాల్లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మూసీ మురికిలో కోట్లు కుమ్మరించడంపై ఉన్నప్రేమ.. జలాశయాల్లో జలపుష్పాలను వదలడంలో లేదని, ముదిరాజ్ సోదరుల దీనస్థితిపై ప్రభుత్వం ఏమాత్రం దృష్టిపెట్టడం లేదని ఆయన విమర్శించారు.





## వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

వయనాడ్: వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ అని ప్రశంసలు కురిపించారు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ. ఇదే సమయంలో బీజేపీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మోదీ ప్రభుత్వం ప్రజాక్షేమం కోసం కాకుండా వ్యాపారవేత్తల ప్రయోజనాల కోసమే పనిచేస్తోందంటూ కామెంట్స్ చేశారు. వయనాడ్ ఉప ఎన్నికల సందర్భంగా ప్రియాంక గాంధీ

(మిగతా 2వ పేజీలో)

# నీటిపారుదలశాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు

రాహుల్‌బొజ్జాను ఆదేశించిన మంత్రి ఉత్తమ్

'సీతారామ' ప్రాజెక్టుపై సమీక్షలో.. మంత్రుల ముందే.. సీఈ వర్సెస్ ఈఎన్‌సీ

నిబంధనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవు.. అధికారులకు మంత్రి ఉత్తమ్ వార్నింగ్

హైదరాబాద్, నవంబరు 3 : నీటి పారుదల శాఖ చీఫ్ ఇంజనీర్(సీఈ) ఎం.శ్రీనివాసరెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్(ఈఎన్‌సీ–జనరల్) జి.అనిల్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జాను ఆదేశించారు. సీతారామ ప్రాజెక్టులో అనుమత్తుల్లేకుండా డిస్ట్రిబ్యూటరీ నిర్మాణం, అనుబంధ పనుల టెండర్ల నిర్వహణలో జరిగిన తప్పిదాలపై మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావుతో కలిసి.. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ అనుమతుల్లేకుండా పనులు చేపట్టడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమీక్ష సందర్భంగా.. డిస్ట్రిబ్యూటరీలు, ఇతర పనులకు పరిపాలనపర అనుమతుల కోసం ప్రతిపాదనలను సమర్పించినా, ఈఎన్‌సీ(జనరల్) సహకరించడం లేదని సీఈ ఆరోపణలు

(మిగతా 2వ పేజీలో)





## ఇది రాజ్యాంగంపై నేరుగా దాడే: వైఎస్ జగన్

సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు

వారిని నిర్బంధించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే

పోలీసుల అధికార దుర్వినియోగం క్షమార్హం కాదు

వీటిని ఆపకపోతే హక్కుల పరిరక్షణకు చట్టపరంగా చర్యలు

# బీసీ కులగణనకు డెడికేటెడ్ కమిషన్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో బీసీ జనాభా లెక్కలను శాస్త్రీయమైన పద్ధతిలో తేల్చేందుకు డెడికేటెడ్ కమిషన్‌ను రెండు వారాల్లో నియమించాలంటూ హైకోర్టు అక్టోబరు 30న ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసిన విషయం తెలిసిందే. బీసీల జనాభాను లెక్కించే పనిని బీసీ కమిషన్‌కు అప్పగించడం చెల్లదని, ఇందుకు రాజ్యాంగంలోని నిబంధనలు అంగీకరించవని పేర్కొంటూ మాజీ ఎంపీ, బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ మేరకు ఉత్తర్వులు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించేందుకు వీలుగా లెక్కలు తేల్చేందుకు ప్రత్యేక కమిషన్ తప్పనిసరి అని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదివారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో అందుబాటులో ఉన్న మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, దామోదర రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్‌తోపాటు ఉన్నతాధికారులతో సమావేశమయ్యారు. కులగణన, స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో హైకోర్టు లేవనెత్తిన అంశాలపై సమీక్షించారు. అందరి ఏకాభిప్రాయం మేరకు బీసీ డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.

**బీసీ కులగణనపై చిత్తశుద్ధితో ఉన్నాం..**

బీసీ కులగణనపై ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని సీఎం రేవంత్‌రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. ఈ విషయంలో తమ ప్రభుత్వానికి ఎలాంటి భేషజాలు లేవన్నారు. స్థానిక సంస్థల రిజర్వేషన్ల విషయంలో పారదర్శకంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రాష్ట్రంలో ఈ నెల 6 నుంచి కులగణన ప్రారంభించనున్న నేపథ్యంలో.. బీసీ రిజర్వేషన్లపై భవిష్యత్తులో ఇబ్బందులు రాకుండా, న్యాయపరమైన చిక్కులు తలెత్తకుండా కోర్టు తీర్పులకు అనుగుణంగా నడచుకోవాలని అన్నారు. కాగా, బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న



ప్రభుత్వ నిర్ణయాన్ని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య స్వాగతించారు. రాష్ట్రంలోని బీసీ సమాజం తరఫున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ సలహాదారు కె.కేశవరావు కూడా ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీకి కట్టుబడి ఉందని, బీసీలపై ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇది నిదర్శనమని అన్నారు.

**కమిషన్‌కు చైర్మన్, ముగ్గురు సభ్యులు..**

బీసీ డెడికేటెడ్ కమిషన్‌ను చైర్మన్, ముగ్గురు సభ్యులు, ఒక మెంబర్ సెక్రటరీతో ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఏర్పాటైన రాష్ట్ర బీసీ కమిషన్‌కు కూడా చైర్మన్, ముగ్గురు సభ్యులతోపాటు ఒక మెంబర్ సెక్రటరీ ఉన్న విషయం తెలిసిందే.

# రాహుల్ పర్యాటన గంటే..

## ఎన్నికల బిజీ షెడ్యూల్‌లోనూ

## కులగణన సదస్సుకు..: మహేశ్ గౌడ్

హైదరాబాద్, నవంబరు 3 : మహారాష్ట్ర, ఝార?ండ్ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నా కానీ.. టీపీసీసీ హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన కులగణన సదస్సుకు అగ్రనేత రాహుల్ గాంధీ వస్తున్నారని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ చెప్పారు. ఈ అంశానికి ఆయన అంత ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలిపారు. మంగళవారం హైదరాబాద్‌లోని బోయినపల్లిలోని గాంధీ నాలెడ్జ్ సెంటర్లో కులగణనపై సదస్సు జరగనున్న నేపథ్యంలో.. రాహుల్ సాయంత్రం 5 గంటలకు రానున్నారని వెల్లడించారు. బిజీ షెడ్యూల్ ఉండటంతో ఇక్కడ ఆయన గంటసేపు మాత్రమే ఉంటారన్నారు. ఆదివారం గాం?ధీభవన్‌లో ఆ సదస్సు సన్నాహక సమావేశం జరిగింది. ఏఐసీసీ నేత కొప్పుల రాజు, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు ఇందులో పాల్గొన్నారు. మహేశ్‌గౌడ్ మాట్లాడుతూ.. కులగణన చేపట్టి ఆయా వర్గాల జనాభా ప్రకారం సంపద పంపిణీ జరగలన్నది రాహుల్ గాంధీ ఆలోచన అన్నారు. అందుకే కులగణనను కాంగ్రెస్ ప్రాధాన్య అంశంగా స్వీకరించిందని చెప్పారు. ఈ కార్యక్రమానికి అందరూ సహకరించాలని కోరారు. బీఆర్‌ఎసలో కొలువుల కొట్లాట మొదలైందని ఎంపీ చామల ఆరోపించారు. కేసీఆర్ రిటైర్ కావడంతో బీఆర్‌ఎసలో అధ్యక్ష పదవి ఖాళీ అయిందని, దాని కోసం బావబామ్మర్దులైన హరీశ్‌రావు, కేటీఆర్‌లు తన్నుకుంటున్నారన్నారన్నారు. అందులో భాగంగానే సర్కారుపై విషం చిమ్ముతూ చెరో దిక్కు ఉరుకులాడుతున్నారని విమర్శించారు. ఏదేమైనా అధ్యక్ష పదవి ఎవరికో ముందు తేల్చుకోవాలన్నారు. పది నెలల కాంగ్రెస్ పాలన, పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనపైన చర్చకు సిద్ధమా



అంటూ హరీశ్‌కు సవాల్ విసిరారు. మీడియా ప్రశ్నలకు జవాబు చెప్పాల్సి వస్తుందనే కేటీఆర్, హరీశ్ ఎక్స్ వేదికగా విమర్శలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక సదర్ ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామంటూ ఇచ్చిన మాటను సీఎం రేవంత్‌రెడ్డి నిలబెట్టుకున్నారని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చరణ్ కౌశిక్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలోని యాదవుల తరఫున సీఎంకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## వంద గజాల లోపు ఇళ్లకు ప్లాన్ అప్రూవల్ అవసరం లేదు: మంత్రి నారాయణ

**విశాఖలో అధికారులతో మంత్రి నారాయణ సమీక్ష**

**300 గజాలలోపు గృహాలకు సులువుగా అనుమతులు ఇచ్చేలా ప్రణాళికలు**

పేద గృహ నిర్మాణదారులకు ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. నగరాల్లో నిర్మించే వంద గజాల్లోపు గృహాలకు ప్లాన్ మంజూరు ప్రక్రియను ప్రభుత్వం మినహాయించింది. ఈ మేరకు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ ప్రకటించారు. అంటే రెండు సెంట్ల లోపు ఇళ్ల నిర్మాణం చేసుకునే వారు ప్లాన్ మంజూరు కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. శనివారం ఆయన విశాఖ జిల్లా ఇన్ చార్జి మంత్రి డోలా బాల వీరాంజనేయస్వామి, విశాఖ ఎంపీ ఎం. శ్రీభరత్‌తో కలిసి జీవీఎంసీ, వీఎంఆర్డీఏ అధికారులతో సమీక్ష నిర్వహించారు. పేద, మధ్యతరగతి ప్రజల ఇబ్బందులను తొలగించేలా భవన నిర్మాణ అనుమతుల విధానాలు పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని మంత్రి తెలిపారు. 300 గజాల్లోపు గృహాలకు ఈజీగా ప్లాన్ అప్రూవల్ వచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు. వివిధ అంశాలపై అధికారులతో మంత్రి చర్చించి పలు సూచనలు చేశారు. ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, జీవీఎంసీ కమిషనర్ పి. సంపత్ కుమార్, వీఎంఆర్డీఏ కమిషనర్ విశ్వనాథన్ తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ: ప్రియాంక గాంధీ

ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. వయనాడ్‌లో ఆదివారం ఎన్నికల ప్రచారంలో ప్రియాంక మాట్లాడుతూ..'వయనాడ్ ప్రజలకు పోరాడే ధైర్యం ఎక్కువ. వయనాడ్ ప్రజలు అణచివేతదారులకు వ్యతిరేకంగా పోరాడుతున్నారు. ఏ మతానికి చెందిన వారైనా అందరూ కలిసి జీవించే భూమి వయనాడ్. పజాస్సి రాజా, తలక్కల్ చంతు, ఎడచెన కుంకన్ వంటి నాయకుల స్ఫూర్తి కలిగిన బలమైన చరిత్ర మీకు ఉంది. మీరు ఎల్లప్పుడూ సరైన దాని కోసం పోరాడారు. అణచివేతకు వ్యతిరేకంగా గళమెత్తారు. ఇదే సమయంలో కేంద్రంలోని బీజేపీ సర్కార్‌పై ప్రియాంక సంచలన ఆరోపణలు చేశారు. ఈ సందర్భంగా ప్రియాంక.. తన వ్యాపార మిత్రుల కోసమే మోదీ ప్రభుత్వం పనిచేస్తుంది. దేశంలో నిరుద్యోగుల గురించి మోదీ సర్కార్ ఏనాడు ఆలోచించదు. మెరుగైన ఆరోగ్యం, విద్య కోసం కార్యక్రమాలు చేపట్టడం లేదు. ప్రజలకు మంచి చేయాలనే ఆలోచనే బీజేపీకి ఉండదు. ఏం చేసైనా అధికారంలో ఉండాలన్నదే వారి లక్ష్యం. ప్రజలను విడగొట్టడం, విద్వేషాన్ని వ్యాప్తి చేయడం, ప్రజాస్వామిక సంస్థలను నీరుగార్చడం ద్వారా అధికారంలో కొనసాగడమే మోదీ సర్కార్ లక్ష్యంగా పెట్టుకుందని ఆరోపించారు. అలాగే, రాహుల్ గాంధీని విమర్శించడమే బీజేపీ పనిగా పెట్టుకోవడంతో ఆయన ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నారని చెప్పుకొచ్చారు. కానీ, వయానాడ్ ప్రజలకు రాహుల్‌కు ఎప్పుడూ అండగానే ఉన్నారని ప్రశంసించారు. ఇదిలా ఉండగా.. వయనాడ్‌లో నవంబర్ 13వ తేదీన పార్లమెంట్ స్థానానికి ఉప ఎన్నిక జరుగనుంది. కాంగ్రెస్ తరఫున ప్రియాంక గాంధీ బరిలో ఉండగా.. బీజేపీ తరఫున నవ్య హరిదాస్ పోటీలో ఉన్నారు. ఇక, కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రియాంక గాంధీ తొలిసారిగా ఎన్నికల బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

# నీటిపారుదలశాఖ.. సీఈ, ఈఎన్‌సీపై చర్యలు



చేశారు. దీనికి ఈఎన్‌సీ స్పందిస్తూ.. తమకు సవివర అంచనాలు(డిటైల్డ్ ఎస్టిమేట్స్) అందలేదని బదులిచ్చినట్లు తెలిసింది. ఈ వివరాలు లేకుండా అనుమతులు ఇస్తే.. అంచనాలు భారీగా పెరిగే ప్రమాదముందని వివరించారు. దాంతో సీఈ పెద్దగా అరుస్తూ.. ప్రభుత్వ ఆదేశాలతోనే టెండర్లను ఆహ్వానించినట్లు బదులిచ్చారు. ఈ క్రమంలో ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది. మంత్రుల ముందే ఒకరినొకరు ఏకవచనంతో పిలుచుకోవడంతో.. ఉత్తమ్ సీరియస్ అయినట్లు సమాచారం. దాంతో.. సీఈ, ఈఎన్‌సీని పిలిపించుకుని, తగిన చర్యలు తీసుకోవాలంటూ నీటిపారుదల ముఖ్య కార్యదర్శి రాహుల్‌బొజ్జాను మంత్రి ఆదేశించారు. కాగా.. సీతారామ ఎత్తిపోతల పథకానికి రూ.7,926.14 కోట్ల అంచనాతో 2016 ఫిబ్రవరి 18న పరిపాలనపర అనుమతులివ్వగా, 2018 ఆగస్టులో రూ.13,057 కోట్లకు పెంచారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక దీనిని తప్పుబటుతూ రాష్ట్ర మంత్రులు తీవ్ర ఆరోపణలు చేశారు. ఇదే విషయాన్ని గుర్తు చేస్తూ.. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆదివారం సామాజిక మాధ్యమం వేదికగా కేటీఆర్ ఆరోపణలు చేశారు.

**గత నెలలోనే ప్రతిపాదనలు**

డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు పరిపాలనాపరమైన అనుమతులు జారీ చేయాలని కోరుతూ కొత్తగూడెం సీఈ గత నెలలో నీటిపారుదల శాఖకు ప్రతిపాదనలు పంపించారు. డిటైల్డ్ ఎస్టిమేట్స్, డిజైన్లు, డ్రాయింగ్స్ లేకపోవడంతో వాటిని సమర్పించాలని కోరుతూ ఈఎన్‌సీ(జనరల్) ఆ ప్రతిపాదనలను వెనక్కి పంపారు. గత నెలలో నిర్వహించిన ఓ సమీక్షలో మంత్రులు ఆదేశించడంతో ప్రాజెక్టు అధికారులు తొందరపడి టెండర్లను ఆహ్వానించినట్లు తెలుస్తోంది. పరిపాలనాపరమైన అనుమతులే కాకుండా.. ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా టెండర్లను ఆహ్వానించడం నిబంధనల ఉల్లంఘననే అని నీటిపారుదల శాఖలో చర్చ జరుగుతోంది. అయితే.. మంత్రుల సమీక్ష మినట్స్‌లో.. తక్షణమే టెండర్లను నిర్వహించాలని మంత్రులు ఆదేశించిట్లు స్పష్టంగా ఉందని, అందుకే టెండర్లను పిలిచినట్లు బాధ్యులైన అధికారులు చెబుతున్నట్లు సమాచారం.

**బిడ్లను తెరవడానికి అనుమతులు తప్పనిసరి**

డిస్ట్రిబ్యూటరీల నిర్మాణం, ఇతర పనులకు సంబంధించిన ఆరు టెండర్లకు ఈ నెల 8తో, ఒక టెండర్‌కు ఈ నెల 4తో బిడ్ల దాఖలు గడువు ముగియనుంది. కమిషనరేట్ ఆఫ్ టెండర్స్(సీఓటీ)లోని చీఫ్ ఇంజనీర్ల కమిటీ బిడ్లను పరిశీలించి ఎల్-1 బిడ్డర్‌ను ఖరారు చేయాల్సి ఉంటుంది. సంబంధిత పనులకు పరిపాలనపర అనుమతులు, ఆర్థిక శాఖ ఆమోదం లేకుండా బిడ్లను తెరిచి.. పరిశీలించడానికి నిబంధనలు ఒప్పుకోవని అధికారవర్గాలు గుర్తుచేస్తున్నారు. ఇదే విషయాన్ని ఈఎన్‌సీ(జనరల్) పదేపదే ప్రస్తావించడమే వివాదానికి కారణమైనట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాళేశ్వరం ప్రాజెక్టుపై జ్యుడీషియల్ విచారణ జరుగుతోంది. విజిలెన్స్ విచారణలు కూడా అధికారులను ఉక్కిరిబిక్కిరి చేస్తున్న విషయం తెలిసిందే..!

## వక్ఫ్ సవరణ బిల్లు: చంద్రబాబు

## ఏ నిర్ణయం తీసుకుంటారన్న దానిపై సర్వత్రా ఆసక్తి

మారింది. కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీయేకి భాగస్వామ్యపక్షంగా టీడీపీ కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. వక్ఫ్ బిల్లును వ్యతిరేకించడమేంటే ఎన్డీయేను వ్యతిరేకించడమే అవుతుంది. ఇదిలా ఉంటే... లోక్ సభలో ఈ బిల్లు ఆమోదం పొందాలంటే టీడీపీ మద్దతు ఎంతో అవసరం. టీడీపీకి 16 మంది ఎంపీల బలం ఉంది. మరోవైపు పార్టీ ప్రయోజనాలు, రాష్ట్రంలో ముస్లింల మద్దతు... ఇలా అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని చూస్తే వక్ఫ్ సవరణ బిల్లు చంద్రబాబుకు ఇబ్బందికరంగా మారనుంది. చంద్రబాబును కలిసిన టీడీపీ ముస్లిం నేతలు, ఈ వక్ఫ్ సవరణ బిల్లు-2024 ముస్లిం సమాజానికి హానికరం అని పేర్కొన్నారు. అక్టోబరు 23న చంద్రబాబును కలిసిన వారిలో రాష్ట్ర మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూఖ్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్ కూడా ఉన్నారు. ఈ వక్ఫ్ సవరణ బిల్లు తప్పుడు ప్రయోజనాలతో కూడుకున్నదని వారు చంద్రబాబుకు వివరించారు. ముస్లిం నేతల విజ్ఞప్తి పట్ల చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. దీనిపై తగిన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు. కూటమిలోని ఇతర భాగస్వాములతో చర్చించి ఓ నిర్ణయానికి వస్తామని తెలిపారు. కాగా, ముస్లిం నేతలు చంద్రబాబును కలిసిన అనంతరం కీలక పరిణామం చోటుచేసుకుంది. టీడీపీ అధినాయకత్వం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీఎస్ అమీర్ బాబును ఢిల్లీ పంపించింది. ఢిల్లీలో ఆలిండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు, ఇతర ముస్లిం సంఘాల నేతలను కలిసి, వక్ఫ్ సవరణ బిల్లు పట్ల ఉన్న అభ్యంతరాలపై చర్చించాలని అమీర్ బాబుకు సూచించింది.

## అనుమతుల్లేకుండా టెండర్లు ఎలా పిలిచారు?

**మత్స్యకారుల జీవితాల్లో మట్టికొట్టిన సర్కార్: కేటీఆర్**

హైదరాబాద్, నవంబరు 3 : "అవినీతి జరిగిందని బురదజల్లి.. కాళేశ్వరం ప్రాజెక్టు మీద కక్షగట్టి రైతుల పొట్టగొట్టిన మీరు.. సీతారామ ఎత్తిపోతల పథకానికి అనుమతి లేకుండానే రూ.1074కోట్ల పనులకు టెండర్లు ఎలా పిలిచారు?" అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజాపాలన అని పొద్దుకు పదిమార్లు ప్రగల్భాలు పలికెటోళ్లు.. ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీల పనుల్లో నిబంధలు ఎలా తుంగలో తొక్కారని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన నిలదీశారు. కాగా.. తెలంగాణలోని మత్స్యకారుల జీవితాల్లో రేవంత్ సర్కార్ మట్టికొట్టిందని, కాంగ్రెస్ పాలనలో పథకాలను నామరూపాల్లేకుండా చేస్తున్నారని కేటీఆర్ ఆరోపించారు. మూసీ మురికిలో కోట్లు కుమ్మరించడంపై ఉన్నప్రేమ.. జలాశయాల్లో జలపుష్పాలను వదలడంలో లేదని, ముదిరాజ్ సోదరుల దీనస్థితిపై ప్రభుత్వం ఏమాత్రం దృష్టిపెట్టడం లేదని ఆయన విమర్శించారు.

## ఈ నెల 11 నుంచి ఏపీ అసెంబ్లీ సమావేశాలు

**తొలి రోజు గవర్నర్ ప్రసంగం**

**పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాలు**

**11 వ తేదీ ఉదయం 10 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టనున్న ప్రభుత్వం**

ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల 11 నుంచి ప్రారంభం కానున్నాయి. పది రోజుల పాటు అసెంబ్లీ సమావేశాల నిర్వహణకు ప్రణాళిక తయారు చేశారు. తొలి రోజు గవర్నర్ ప్రసంగం ఉంటుంది. అదే రోజు ఉదయం 10 గంటలకు బడ్జెట్ ప్రవేశపెట్టే యోచనలో ప్రభుత్వం ఉంది. ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ఈ నెలాఖరుతో ముగుస్తుంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టనుంది. బడ్జెట్‌తో పాటు ప్రభుత్వం ఇతర బిల్లులను సభ ముందు ప్రవేశపెట్టనుంది. ఈ క్రమంలో ఇప్పటికే పూర్తి స్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టేందుకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ కసరత్తు చేస్తున్నారు.



## ఇది రాజ్యాంగంపై నేరుగా దాడే: వైఎస్ జగన్

**సోషల్ మీడియా కార్యకర్తల అరెస్టులపై**

**వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మండిపాటు**

**వారిని నిర్బంధించడం ప్రాథమిక హక్కులను కాలరాయడమే**

**పోలీసుల అధికార దుర్వినియోగం క్షమార్హం కాదు**

**వీటిని ఆపకపోతే హక్కుల పరిరక్షణకు చట్టపరంగా చర్యలు**

అమరావతి: టీడీపీ నేతల ప్రోద్భలంతో రాష్ట్రవ్యాప్తంగా సోషల్ మీడియా కార్యకర్తలను పోలీసులు అక్రమంగా నిర్బంధించడాన్ని మాజీ సీఎం, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ తన "ఎక్స్" ఖాతాలో తీవ్రంగా ఖండించారు. దీన్ని తక్షణం ఆపకుంటే చట్టపరమైన చర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. "సోషల్ మీడియా కార్యకర్తలను నిర్బంధించడం అంటే వారి ప్రాథమిక హక్కులను కాలరాయడమే.. రాజ్యాంగంపై ప్రత్యక్షంగా దాడి చేయడమే. టీడీపీ నాయకుల ప్రభావంతో, రాజకీయ ప్రేరేపిత చర్యల్లో భాగంగా సోషల్ మీడియా కార్యకర్తలను అరెస్టు చేసి, కస్టడీలో వారి పట్ల అమానవీయంగా ప్రవర్తించడం అన్ని ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా ఉల్లంఘించడమే. పోలీసుల అధికార దుర్వినియోగం క్షమించరానిది. భావవ్యక్తీకరణ హక్కులకు విరుద్ధమైనది. ఈ రాజకీయ ప్రేరేపిత చర్యలను మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. వీటిని తక్షణమే ఆపకుంటే సోషల్ మీడియా కార్యకర్తల హక్కులను పరిరక్షించడానికి, చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి ఏమాత్రం వెనుకాడబోం" అని హెచ్చరించారు.



## మిత్రుని కుటుంబానికి 60.000/ ఆర్థిక సాయం అందజేసిన 1998- 99 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు

### - వట్టి కోటి సైదులు కుటుంబానికి అండగా ఉంటాం

నల్లగొండ వార్త మిర్రర్ ప్రతినిధి

పుల్లెంల గ్రామంలో ఇటీవలే అనారోగ్య సమస్యతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుడు వట్టికోటి సైదులు కుటుంబానికి అండగా మేమున్నామంటూ ముందుకువచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి మిత్రులు. పుల్లెంల గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1998 - 99, పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించి రూపాయలు 60,000/- నగదును సేకరించి ఆదివారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటిలేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాలను పాలుపంచుకునే ఆప్త మిత్రుడు దూరమవ్వడం చాలా బాధాకరమని భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆధారాభిమానాలు ఏనాటికి చెరగని స్మృతులుగా మా మధ్య మెదలాడుతూనే ఉంటాయని జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. మిత్రుడు వట్టికోటి సైదులు కుటుంబానికి ఎల్లవేళలా తమవంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాలకూరి రమేష్, పాలకూరి శ్రీనివాస్ ,బొబ్బల శేఖర్ రెడ్డి,బొడ్డు సైదులు,భూతరాజు చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.



## బిజేపీ దిశ కమిటీ సభ్యురాలిగా శారదామల్లేష్ నియామకం

సికింద్రాబాద్, వార్తా మిర్రర్, నవంబర్ 3 ...బిజేపీ దిశ కమిటీ సభ్యురాలిగా సీనియర్ నాయకురాలు, బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శారదామల్లేష్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆదివారం కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నివాసంలో మంత్రి శారదా మల్లెష్ శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనను ఎల్లప్పుడు ఆదరిస్తూ మార్గనిర్దేశం చేస్తూ ప్రోత్సహిస్తున్న మంత్రి కిషన్ రెడ్డి కి కృతజ్ఞతలన్నారు. మంత్రి ఆశయాలకు అనుగుణంగా తాను పనిచేస్తానని చెప్పారు. అదేవిదంగా తనను నిరంతరం ప్రోత్సహిస్తున్న ఆర్ఎస్ఎస్ (సంఘ్) పెద్దలకు, జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ గౌడ్, డివిజన్ నాయకులకు క తజ్ఞతలన్నారు. ఈ కార్యక్రమంలో యూ. మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడన్న లకు సేఫ్టీ మోకులను పంపకం వేగవంతం చేయాలి

### - తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్

నాగోల్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)



తెలంగాణ ప్రభుత్వం గౌడ్ అన్నలకు అందించే సేఫ్టీ మూకులను పంపకాలు వేగవంతం చేయాలని కోరారు తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్, నిత్యం తెలంగాణ రాష్ట్రంలో పలు జిల్లాలలో గీతా కార్మికులు ప్రమాదాలకు గురవుతున్నారని, ప్రాణాలు వదులుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, గీతా వృత్తిని నమ్ముకున్న గౌడన్నలు తమ కుటుంబ పోషణకై వర్షాలు కురుస్తుండడంతో తప్పని పరిస్థితులలో కుటుంబం గడపడం కోసం పొట్టకూటి కోసం ఈ నెల రోజుల్లోనే గీతా కార్మికులు తెలంగాణలో ఎంతోమంది గాయాలతో, ఎంతోమంది చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం తక్షణమే సేఫ్టీ మోకులను పంపకాలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు తెలంగాణ గౌడ సంఘం ఉపాధ్యక్షులు బద్దం ధనుంజయ్ గౌడ్



## మోడీ కేర్ సీనియర్ డైరెక్టర్ గా ఎన్నికైన మోగుదాల శంకరయ్య ఎడ్ల శంకరయ్య సన్మానించిన

### ఆంధ్ర ,తెలంగాణ బిజినెస్ డెవలప్మెంట్ ఇన్చార్జ్ షఫీయోదిన్

హయత్ నగర్ వార్త మిర్రర్ ప్రతినిధి (గణేష్ సాగర్)

హైదరాబాద్ నల్గొండ యాదాద్రి జిల్లాలలో మోడీ కేర్ ప్రోడక్ట్ ను అతి తక్కువ సమయంలో ప్రజల్లోకి తీసుకువెళ్లి మార్కెటింగ్ రంగంలో మోడీ కేర్ ప్రొడక్ట్ ను ప్రజలకు వివరిస్తూ ఆరోగ్యమే కాదు ఆదాయం కూడా ఉందని తెలియపరుస్తూ మోడీ కేర్ ప్రొడక్ట్ ను అమ్మకంలో వేగం వేగం పెంచి నేడు మోడీ కేర్ సీనియర్ డైరెక్టర్లుగా ఎన్నికైన మోగుదల శంకరయ్య, ఎడ్ల శంకరయ్యను ఆంధ్ర తెలంగాణ బిజినెస్ డెవలప్మెంట్ ఇన్చార్జి షఫీయోద్దీన్, సీనియర్ ఎగ్జి క్యూటివ్ అడ్వకేట్ బక్కయ్య, ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో జిఆర్ డిడి రాజ్య లక్ష్మి, సీనియర్ ప్లాటినం డైరెక్టర్ కవిత ,సునీత సీనియర్ డైరెక్టర్ ఐలయ్య యాదవ్ తదితరులు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు

# తెలంగాణ రాష్ట్రంలో నూతన ఎనర్జీ పాలసీ

### విద్యుత్ నిష్ణాతులు, మేధావులు, ప్రజల అభిప్రాయాలతో అసెంబ్లీలో చర్చించి నూతన పాలసీ

### రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

మిర్యాలగూడ నవంబర్ 3:- (వార్త మిర్రర్ ప్రతినిధి) -నల్గొండ జిల్లా దామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామశివరులోని యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ (వైటీపిఎస్)లో ఆదివారం రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లు, నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తంకుమార్ రెడ్డి, రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డిలతో కలిసి యూనిట్ -1 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. గతంలో వైటిపిఎస్ యూనిట్-2 సింక్రనైజేషన్ కార్యక్రమాన్ని విజయవంతంగా ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ 2025 మే నాటికి యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ద్వారా పూర్తిస్థాయిలో 4 వేల మెగావాట్ల విద్యుత్ ను గ్రిడ్ కు అనుసంధానం చేస్తామని తెలిపారు. త్వరలోనే తెలంగాణ రాష్ట్ర నూతన ఎనర్జీ పాలసీని ప్రవేశపెట్టబోతున్నామని, ఇందుకుగాను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యుత్తు నిష్ణాతులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలందరి ప్రజాభిప్రాయ సేకరణ తీసుకొని, అసెంబ్లీలో చర్చించిన తర్వాత అందరి అభిప్రాయాలతో నూతన ఎనర్జీ పాలసిని ప్రకటించనున్నట్లు ఆయన వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా పవర్ డిమాండ్ ను దృష్టిలో ఉంచుకొని విద్యుత్ ఉత్పాదనను చేపడుతున్నామని, 2028 -29 నాటికి రాష్ట్ర వ్యాప్తంగా 22,488 మెగావాట్ల విద్యుత్తు డిమాండ్ ఉండవచ్చని అంచనాలు రూపొందించడం జరిగిందని, ఇది 2034- 35 నాటికి 31,809 మెగావాట్ల డిమాండ్ కు పెరిగే అవకాశం ఉన్నట్లు అంచనా వేసినట్లు తెలిపారు. డిమాండ్ కనుగుణంగా విద్యుత్తు ఉత్పాదన పెంచుతూ తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతున్నదని, రాష్ట్ర పురోభివృద్ధిని, వ్యవసాయ, పరిశ్రమ, గృహ అవసరాలను అన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఏ రంగంలో విద్యుత్ సమస్య రాకుండా పూర్తిస్థాయిలో విద్యుత్తు అందించే విధంగా ప్రణాళికలతో ముందుకు పోతున్నట్లు ఆయన చెప్పారు. పరిశ్రమలు, ఇతర అవసరాలకు విద్యుత్తు లేదు అని అనిపించుకోకుండా అన్ని అవసరాలు తీర్చేలా పూర్తిస్థాయిలో



నాణ్యమైన విద్యుత్ అందిస్తామని ఆయన వెల్లడించారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా గ్రీన్ ఎనర్జీని రాష్ట్రంలో ప్రవేశపెట్టనున్నామని, ఇందుకు తగ్గట్టుగా విద్యుత్తు ఉత్పాదన చేపట్టి రాష్ట్రాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచుతామని తెలిపారు. ఇందులో భాగంగా సాంప్రదాయేతర ఇంధన వనరుల ద్వారా 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి ప్రణాళిక రూపొందిస్తున్నట్లు తెలిపారు. ప్రపంచంలోని బహుళ జాతి కంపెనీలు తెలంగాణ రాష్ట్రానికి వచ్చి పరిశ్రమలు ఏర్పాటు చేయడంతో పాటు, మార్కెటింగ్, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వారు ఆశించిన గ్రీన్ పవర్ ను అందించేందుకు, ఆ విధమైన విద్యుత్ ఉత్పాదనకు చర్యలు తీసుకుంటున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. థర్మల్, సోలార్, హైడ్రో, పంప్ ఎనర్జీ వంటి రకరకాల విద్యుత్ ఉత్పాదన చేపట్టనున్నామని, భవిష్యత్తులో తెలంగాణ విద్యుత్ రంగం దేశానికి ఆదర్శంగా ఉండబోతున్నదని చెప్పారు. అంతకుముందు ఉప ముఖ్యమంత్రి, మంత్రులు దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ కు బొగ్గు అందించే ర్యాకుల రైల్వే వ్యాగన్ ను ప్రారంభించారు .రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ, వైటిపిఎస్ చైర్మన్ సందీప్ కుమార్ సుల్తానియా, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ, నాగార్జునసాగర్ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, కే.జయవీర్ రెడ్డి , వైటీపీఎస్ టెక్నికల్ డైరెక్టర్ అజయ్, ప్రాజెక్ట్స్ డైరెక్టర్ సచ్చిదానంద, చీఫ్ ఇంజనీర్ సమ్మయ్య, టిపిసి సిఈ శ్రీనివాస్ ఉన్నారు.

# సంఘ సభ్యులకు ఘన సన్మానం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 3

గోప రాయికల్ మండల శాఖ ఆధ్వర్యంలో రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎన్నికైన ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ ఉపాధ్యక్షులు పొన్నం శ్రీకాంత్ గౌడ్ కోశాధికారి బండి ప్రవీణలతో పాటు 2024 డీఎస్సీ ద్వారా నియామకం కాబడిన ఉపాధ్యాయులు బూర్గుల శ్రీకాంత్, వెంకటేష్ (వీరాపూర్), ల్యాబ్ టెక్నీషియన్ గుగ్గిళ్ల రాము లను ఆదివారం ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో గోప రాయికల్ మండల శాఖ అధ్యక్షులు బత్తిని రంజన్ మాట్లాడుతూ గౌడుల అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని మరియు సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహాన్ని నెలకొల్పడానికి రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఏనుగందుల శ్రీనివాస్ కృషి చేయాలని సూచించారు. రాయికల్ గౌడ సంఘం అధ్యక్షులు ఎనుగందుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గౌడులు ఆర్థికంగా రాజకీయంగా ముందుండాలని సూచించారు. గోప జగిత్యాల జిల్లా శాఖ ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ మాట్లాడుతూ గౌడ విద్యార్థులకు సరియైన దిశ నిర్దేశం చేయాలని, రాయికల్ మండలంలో గోపా యొక్క సభ్యత్వాన్ని పెంచాలని సూచించారు. గోప రాయికల్ మండల్ శాఖ ప్రతినెల సమావేశం కావడం పట్ల మండల



శాఖను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పోతుగంటి సురేష్, కోశాధికారి గుగ్గిళ్ళ రాము గౌడ, ఉపాధ్యక్షులు పొన్నం శ్రీకాంత్, కోశాధికారి బండి ప్రవీణ్, గోప కార్యవర్గ సభ్యులు మోసారుపు శ్రీధర్, మోసరపు సంతోష్, కైరం సత్యం, పెగ్గర్ల నరసయ్య, సుధ వేణు, శివకుమార్, కొత్తకొండ నందయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్తు వినియోగదారుల సమస్యల పరిష్కారానికి కృషి

మిర్యాలగూడ నవంబర్ 3:- (వార్త మిర్రర్ ప్రతినిధి) విద్యుత్ వినియోగదారులకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు, ఉద్యోగులు పని చేస్తున్నారని మిర్యాలగూడ విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాస సుధీర్ కుమార్ తెలిపారు. ఆదివారం విద్యుత్ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా స్థానిక డివిజన్ కార్యాలయంలో సమస్యల పరిష్కార వేదికలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల దీర్ఘ కాలిక సమస్యలు పరిష్కరించేందుకు గ్రీవెన్స్ రెడ్రెస్సల్ ఫోరంకు సంప్రదించాలని, అంబ్యుట్స్ మెన్ ద్వారా కూడ సత్వర సమస్యలు పరిష్కరించేందుకు అవకాశం ఉందని ఆయన అన్నారు. దిగువ స్థాయిలో సమస్యలు పరిష్కారం కాకుంటే తన స్థాయిలో పరిష్కరిస్తాన్నారు. వినియోగదారులు విద్యుత్తు పొదుపు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యుత్ సామాగ్రిని బట్టి విద్యుత్ వినియోగం ఉంటుందని నాణ్యమైన విద్యుత్ పరికరాలు వినియోగించాలని కోరారు. పరిష్కార వేదికకు సుమారు 5 ఫిర్యాదులు రాగా సంబంధిత ఎఇఇలకు అందజేసి సత్వరం పరిష్కరించేందుకు కృషి చేయాలని కోరారు. వేదికలో మురళి, రాజు, చారీల ఫిర్యాదులను పరిశీలించి పరిష్కరిస్తామని విద్యుత్ డిఇ పేర్కొన్నారు. వేదికలో అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడిరెక్క



విజయ్ కుమార్, టూ టౌన్ ఏఈ రవీందర్ రెడ్డి, రూరల్ ఎఇ అమర్ సింగ్, దామరచర్ల ఎఇ హాబీబ్, త్రిపురారం, అడవిదేవులపల్లి, వేములపల్లి ఎఇలు బాలునాయక్, శ్రీనునాయక్, నాగరాజు, ఎఎఓ శ్రీనివాసరావు, జెఎఓ తోట వెంకటేశ్వర్లు, విజయ్, వెంకటేశం, ఉపేందర్, సబ్ ఇంజనీర్లు కృష్ణారెడ్డి, సీతారామారావు, నవీన్, లైన్ ఇన్స్పెక్టర్లు నరేందర్ రెడ్డి, యతిరాజు, రాంచంద్రణాయక్, రాజేశ్వర్ రావులు పాల్గొన్నారు.

## రామనూజచార్యులు సేవలు చిరస్మనీయం

### పలువురు ప్రముఖుల నివాళులు

మిర్యాలగూడ నవంబర్ 3:-( వార్త మిర్రర్) జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు ప్రధమ వర్ధంతినీ మిర్యాలగూడ పట్టణంలోని నందిపహాడ్ బృందావన్ గార్డెన్స్ లో కుటుంబ సభ్యులు ఆయన స్నేహితులు ఆదివారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పూలు సమర్పించి నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు, మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహరెడ్డీ,మాజీ జడ్పి చైర్మన్ సీడీ రవికుమార్, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్ లు రామనూజచార్యులు చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రామనూజచార్యులు సేవలు శ్లాఘనీయమన్నారు. విద్యారంగంతోపాటు సామాజిక రంగాలలో ఎనలేని సేవలు అందించిన మానవతామూర్తి అని కొనియాడారు. అనంతరం లయన్స్ క్లబ్ వారు సమాకూర్చిన నిధితో పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమనాన్ని అందించారు. లయన్ రామనూజాచార్యులుతో తనకు విడదీయరాని అనుబంధం ఉందని జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాయం ఉపేందర్ రెడ్డి, మట్టి మనిషి వేనెపల్లి పాండురంగారావు, జిల్లా మాజీ



ఆర్బిఎస్ అధ్యక్షులు చింతరెడ్డి శ్రీనివాస రెడ్డి, సీనియర్ నాయకులు జొన్నలగడ్డ రంగారెడ్డి, పాలుట్ల బాబయ్య, అంగోతు హాతీరాంనాయక్, పూల రవీందర్, కర్నాటి రమేష్, ముక్కపాటి వెంకటేశ్వరరావు, డైమండ్ శ్రీనివాస్, డాక్టర్ జె.రాజు, కృష్ణారెడ్డి, రామకృష్ణరెడ్డి, రత్నాకర్రెడ్డి, మామిళ్ళ శ్రీనివాస్రెడ్డి, బిఎం.నాయుడు, గోపాలకృష్ణ, వారి కుటుంబ సభ్యులు ఉన్నారు.



## మరకత శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఇంటలిజెన్స్ ఏసిపి రాజశేఖర్ రెడ్డి

శంకర్‌పల్లి: నవంబర్ 03: (వార్త మిర్రర్):

శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల 11 వ శతాబ్దానికి చెందిన శ్రీ బ్రహ్మసూత్ర మరకత శివాలయంలో ఇంటలిజెన్స్ డిపార్ట్మెంట్ ఏసిపి రాజశేఖర్ రెడ్డి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం చేసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి సాయిశివ ఏసీపీ దంపతులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ కార్తీకమాసంలో శ్రీ బ్రహ్మ సూత్ర మరకత శివాలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ కమిటీ సభ్యులు ఏసీబీ దంపతులను శేష వస్త్రంతో సన్మానించి, స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.



## మరకత శివాలయ చైర్మన్ ఆశీస్సులు తీసుకున్న ఈఎస్ఐ హాస్పిటల్ ప్రొఫెసర్ డా. సూర్య ప్రకాష్ రావు

శంకర్‌పల్లి: నవంబర్ 03: (వార్త మిర్రర్):శంకర్‌పల్లి మండల చందిప్ప గ్రామ శివారులో గల మరకత శివాలయ ఆల్ ఇండియా ప్రచార కమిటీ చైర్మన్ దయాకర్ రాజు సన్నిధానానికి ఆదివారం ఎర్రగడ్డ ఈఎస్ఐ హాస్పిటల్ సీనియర్ ప్రొఫెసర్ డా. సూర్య ప్రకాష్ రావు రావడం జరిగింది. స్వామి సన్నిధానంలో డాక్టర్ ఆశీస్సులు తీసుకున్నారు. మరకత శివాలయానికి ఆలయ చైర్మన్ డాక్టర్ ని ఆహ్వానించారు. సమయం చూసుకొని ఆలయాన్ని సందర్శిస్తానని డాక్టర్ తెలిపినట్టు చైర్మన్ దయాకర్ స్వామి పేర్కొన్నారు.

# తెలంగాణలో జరిగే కులగణన దేశానికి ఆదర్శమయ్యేలా ప్రణాళిక జరగాలి

## హై కోర్ట్ ఆదేశాల మేరకు కులగణన కోసం డేడికేటెడ్ కమీషన్ ను సత్వరమే ఏర్పాటు చేయాలి

### బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దాసు సురేష్



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి...

తెలంగాణలో త్వరలో చేపట్టబోయే సామాజిక ఆర్థిక రాజకీయ కులగణన సర్వే పై వెల్లువవుతున్న అనుమానాలను నివృత్తి చేసే విధంగా సామాజిక కార్యకర్తలు కుల సంఘాల నాయకులు మేధావులతో గాంధీ భవన్లో విస్తృత స్థాయి సమావేశాన్ని కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయడంపై బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేశ్ హర్షం వ్యక్తం చేసారు.. తెలంగాణలో గతంలో ఎన్నడూ లేనివిధంగా విస్తృతమైన ప్రజాభిప్రాయ సేకరణను నిర్వహించి ప్రజాక్షేత్రం నుండి వెల్లువవుతున్న అనుమానాలను, ప్రస్తుత సమాచార సేకరణ ఫార్మాటులో చేయాల్సిన మార్పులను సమీక్షించుకోకపోవడం కులగణనపై ప్రభుత్వ నిబద్ధతపై స్పష్టపరుస్తుందన్నారు.. కులగణనను సంపూర్ణంగా విజయవంతం చేయడానికి తెలంగాణ ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని మీడియాతో మాట్లాడుతూ తెలియజేశారు..ఇదే తరుణంలో హై కోర్ట్ ఆదేశాల మేరకు కులగణన కోసం డేడికేటెడ్ కమీషన్ ను సత్వరమే ఏర్పాటు చేయాలన్నారు..రాజకీయంగా నష్టం జరిగినా కులగణన విషయంలో వెనక్కి తగ్గేది లేదని స్పష్టపరుస్తూ తన దృఢమైన సంకల్పంతో రాహుల్ గాంధీ తెలంగాణలో కులగణనను నిర్వహిస్తూ అందులో వెళ్లడయ్యే అభిప్రాయాలను తెలుసుకోవడానికి ఈనెల 5వ తేదీన హైదరాబాద్కు విచ్చేస్తున్న తరుణంలో గాంధీ భవన్లో కమిటీకి తమ నివేదికను అందజేశారు..కులగణన జరుగుతున్న ప్రస్తుత సమయంలో సర్వే పూర్తి అయ్యేవరకు ప్రజలకు, ప్రభుత్వానికి అందుబాటులో ఉండేలా న్యాయ నిపుణులతో, సివిల్ సొసైటీ సభ్యులతో ఎక్స్పర్ట్ కమిటీలను ఏర్పాటు చేయాలని కమిటీకి తెలిపారు.. సర్వే కొనసాగుతున్నంత కాలం గాంధీ భవన్ కేంద్రంగా హెల్ప్ లైన్ ను ఏర్పాటు చేయాలన్నారు.. సర్వేకు సంబంధించిన అంశాలపై వ్యాసాల ద్వారా టీవీ,,పేపర్ సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారాన్ని కల్పించాలని కోరారు.. గతంలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వే వివరాలను ప్రభుత్వం వెల్లడించకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు.. గత సర్వేలో 30 లక్షల మంది వివరాలు నిక్షిప్తం కాకపోవడాన్ని ప్రస్తుత ప్రభుత్వం పరిగణన లోకి తీసుకొని గతంలో జరిగిన తప్పులు మరలా దొర్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు .. ప్రధానిగా బిసి ఉన్నప్పటికీ దేశంలో ఈడబ్ల్యూఎస్ కోటా ,మహిళా బిల్లులో ఎస్సీ ఎస్టీ మహిళలకు మాదిరిగా బీసీ మహిళలకు సబ్ కోటా కల్పించడంలో మోడీ విఫలమయ్యారన్నారు.. గతంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అనేక పర్యాయాలు బీసీ రాజ్యాధికార సమితి కులగణన కోసం అనేక ధర్నాలు నిర్వహించినప్పటికీ, స్వయంగా ప్రధాని మోడీకి సదరు నివేదికను వ్యక్తిగతంగా కలిసి అందజేసినా ఇప్పటికీ జరగాల్సిన దేశ జనగణనలో బీసీల ఘనలను చేపట్టడానికి కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేకపోవడాన్ని తీవ్రమైన నష్టంగా పరిగణిస్తున్నామన్నారు.. ఇదే తరుణంలో తెలంగాణ ప్రభుత్వం దేశ జనగణనలో ప్రత్యేకంగా బీసీ జనాభాను లెక్కించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ప్రధాని మోడీకి లేఖ రాయడం అభినందిందగిన విషయమని అన్నారు.. ఈ కార్యక్రమంలో అనేక కుల సామాజిక సంఘాలతో పాటు మేధావులు మరియు బిసి రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారి పద్మావతి ప్రధాన కార్యదర్శి దుర్గేష్ , ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి



దేవరకొండ నవంబర్ 03 వార్త మిర్రర్ :ప్రపంచ మార్కెట్లో కురుడాయలు దరలు తగ్గుతున్న భారత దేశంలో యధావిధిగా కొనసాగుతున్నాయని వెంటనే పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు తగ్గించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు .ఆదివారం నాడు సిపిఎం దేవరకొండ మండల కమిటీ సమావేశం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగింది.ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ డీజిల్ పెట్రోల్ ధరలు క్రమేపీ పడిపోతున్న భారతదేశంలో మాత్రం వాటి ధరల్ని తగ్గించడం లేదని యధావిధాగా కొనసాగించడం మూలంగా ప్రజల పైన ఆర్థిక భారాలు మోపబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్ డీజిల్ ధరలు పెరగడం మూలంగా వాటి మీద ఆధారపడి తయారవుతున్న నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగి అవి కొనలేని పరిస్థితుల్లో పేదలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పది, ఈ కాలంలో మతోన్మాద రాజకీయాలతో పాటు కార్పొరేట్ శక్తులకు ప్రభుత్వ రంగ సంస్థల్ని చౌక ధరకు ధారాధత్వం చేసి ప్రభుత్వ రంగ సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగుల్ని వీధిన పడేసే పద్ధతుల్లో కార్పొరేట్ శక్తులకు మోడీ ప్రభుత్వం, ఊడిగం చేస్తుందని ఉపయోగపడుతుందని విమర్శించారు .బ్యాంకింగ్ ఎల్ఐసి రైల్వే విమానాయన రంగ సంస్థలను ప్రైవేటు పరం చేయటానికి ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుందని వెంటనే ప్రైవేటు విధానాలను విడనాడి ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. నీళ్లు నిధులు నియామకాల పేరుతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందని కెసిఆర్ అధికారంలోకి వచ్చిన తర్వాత నిధులు లేవు నీళ్లు లేవు నియామకాలు లేవు ప్రజల్ని మోసం చేసిన కేసీఆర్ను పోయిన సంవత్సరం ప్రజలంతా ఓడించారు ఫలితంగా కాంగ్రెస్ అధికారంలోకి రావడం జరిగింది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు రైతుబంధు రుణమాఫీ రైతు బీమా లాంటి పథకాలను అమలు చేయకపోవడం మూలంగా ప్రజల్లో రైతుల్లో తీవ్రమైన వ్యతిరేకత ప్రారంభమైందని తెలిపారు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని వాటి అమలు కోసం సిపిఎం ప్రజల్ని సమీకరించి పోరాటాల్ని నడుపుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నారి ఐలయ్య మండల కార్యదర్శి నల్ల వెంకటయ్య మండల నాయకులు బిజిలి లింగయ్య,బుడిగ వెంకటేష్,ఎండి రహీం,నల్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# వైజాగ్ ఫిలిం సొసైటీ కి ఒక ప్రత్యేకత సంతరించుకుందని



విశాఖపట్నం వార్త మిర్రర్ మంచి సినిమాలను వెలికి తీసి ప్రజలకు అందించడంలో వైజాగ్ ఫిలిం సొసైటీకి మరేదీ సాటి రాదని ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద్ పేర్కొన్నారు. ఆదివారం ఉదయం సీతామ్మ ధర రైతు బజార్ ఆక్సిజన్ టవర్స్లో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై నూతన కార్యవర్గ సభ్యులు చే ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వైజాగ్ ఫిల్మ్ సొసైటీ అంటేనే ముందుగా గుర్తుకొచ్చే పేరు నరవ ప్రకాష్ రావు అని గుర్తు చేశారు. అనేక మంచి సినిమాలు ప్రజలకు చేరువేయడంలోనూ సమాజ అభివృద్ధి చెందే సినిమాలను అందులో మంచిని చెప్పడంలో వైజాగ్ ఫిలిం సొసైటీకి మంచి పేరు ప్రత్యేకతలు ఉన్నాయన్నారు. మరో అతిథిగా హాజరైన స్టార్ మేకర్ ఎల్ సత్యానంద్ మాట్లాడుతూ భావితరాలకు మన చరిత్ర విశిష్ట గురించి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మంచి సినిమాలు గురించి ప్రజలకు తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తద్వారా స్ఫూర్తి పొంది నూతన ప్రమాణాలకు శ్రీకారం చుట్టే అవకాశం కలుగుతుందన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అధ్యక్షులు ఏ కాశీ విశ్వేశ్వరరావు, కార్యదర్శి నరవ ప్రకాష్ రావు మాట్లాడుతూ సొసైటీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామన్నారు. గడచిన కొన్నేళ్లుగా అనేక మంచి చిత్రాలు ప్రదర్శన, శని ప్రముఖులచే ముఖాముఖి, ఫిలిం ఫెస్టివల్లు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు ఏ ఉషారాణి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ బి చిన్నారావు, కార్యవర్గ సభ్యులు ఆర్ శివకుమార్, బి గణేశ్వర బాబ్జి పాల్గొన్నారు.

# ఉపకార్ కప్ విజేత వాల్తేరు లెవెన్



విశాఖపట్నం వార్త మిర్రర్ - యువత మత్తుకు బానిస కావొద్దు- బహుమతుల ప్రదానోత్సవం లో సీపీ శంఖ బ్రత భాగ్చి- క్రీడలతోనే మానసిక ఆరోగ్యం - ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు ఆంధ్రప్రదేశ్ ఫిల్మ్ ఇండస్ట్రీస్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ చైర్మన్, ఉపకార చార్టిబుల్ ట్రస్ట్ అధినేత, సినీ నిర్మాత కంచర్ల అచ్యుతరావు పెద్ద కుమారుడు స్వర్గీయ యశ్వంత్ బాబు 27 వ జయంతి కార్యక్రమం ఆది వారం ఉదయం ఆరిలోవ పినాకిల్ గ్రౌండ్స్ లో నిర్వహించారు. ప్రముఖ నిర్మాత కంచర్ల అచ్యుత రావు, హీరో ఉపేంద్ర బాబు, కుటుంబ సభ్యులు సుబ్బ లక్ష్మి, సునీత, కిరీటి, పార్ధు యశ్వంత్ బాబు చిత్ర పటానికి పూల మాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉపకార్ కప్ సీజన్ 2 క్రికెట్ మ్యాచ్ ఫైనల్ మ్యాచ్ క్రాంతి లెవెన్, వాల్తేరు లెవన్ జట్లు మద్య నిర్వహించారు. క్రీకాకారులకు బహుమతి ప్రదానోత్సవం అంగ రంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న నగర పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖ బ్రత భాగ్చివిజేతలకు బహుమతులు అందజేశారు. అనంతరం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కంచర్ల అచ్యుత రావు సేవలు గురించి విన్నాను అని గుర్తు చేశారు. ఒక పోలీసు కుటుంబానికి కూడా ఆయన అండగా నిలిచారు. కొవిడ్ సమయంలో కూడా ఆయన ఎన్నో సేవలు చేశారు అని కొనియాడారు. యువతే మన భవిత అన్నారు. క్రీడాకారులు దేశానికి మంచి పేరు తేవాలి అని కోరారు. నేటి యువత గంజాయి, మద్య పానం కి బానిసలు అవుతున్నారు అని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఏ సమస్యా వున్న తనకు 7995095799 నంబర్ కి సంప్రదించాలి అని కోరారు. మార్పు కార్యక్రమం కింద డి ఎడిక్షన్ ద్వారా మత్తు నుంచి విముక్తి కల్పిస్తున్నాం అన్నారు. యువకులు గంజాయి సేవనం ద్వారా మెదడు దెబ్బ తిని విచక్షణ కోల్పోతారు అన్నారు. ఇంకా మానసిక రోగులుగా తయారు అవుతారు అన్నారు. తల్లి దండ్రులు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని విచారం వ్యక్తం చేశారు. యువతలో ప్రేమ సహజమే కానీ, ప్రేమ విఫలమయ్యి ఆత్మహత్యే శరణ్యం అనుకోవడం సరికాదు అన్నారు. స్వామి వివేకానంద చెప్పినట్టు ఆత్మ విశ్వాసం పెంచుకోవాలి అని కోరారు. సమస్యలు ధైర్యంగా ఎదుర్కోవాలి అన్నారు. తనకు కూడా అడ్వంచర్ స్పోర్ట్స్ అంటే ఎంతో ఇష్టం అన్నారు. అలాగే, పర్వతారోహణ హాబి అని గుర్తు చేశారు. క్రీడలతో ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించిన కంచర్ల అచ్యుత రావు ను సీపీ ప్రత్యేకంగా అభినందించారు. తదుపరి కార్యక్రమాలకు పోలీసు శాఖ సహకారం అందిస్తాం అన్నారు. జాతీయ క్రికెట్ జట్టుకు విశాఖ నుంచి, ఆరి లోవ నుంచి క్రీడాకారులు ఎంపిక అవుతారు అని ఆశాభావం వ్యక్తం చేశారు. నిర్మాత కంచర్ల అచ్యుత రావు మాట్లాడుతూ, నగర పోలీసు కమిషనర్ శంఖ బ్రత బాగ్చి వచ్చిన తర్వాత నగరంలో శాంతి భద్రతలు మెరుగుపడ్డాయి అని కొనియాడారు. యువత అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఈ విధానం నమ్మిన వ్యక్తి సీపీ అని తెలిపారు. ఐ పి ఎల్ తరహాలో ఫ్రాంచైజీ ద్వారా క్రికెట్ జట్లను కొనుగోలు చేసి క్రికెట్ మ్యాచ్ లు నిర్వహించాం అన్నారు. గత ఏడాది 12, ఈ ఏడాది 24 జట్లు పాల్గొన్నాయి అని అన్నారు. ఈ టోర్నమెంట్ ప్రత్యక్ష ప్రసారం చేశాం అన్నారు. దీంతో ఇతర క్రీడాకారులకు ప్రోత్సాహం పెరుగుతుంది అన్నారు. మానసిక ఆరోగ్యం పెరుగుతుంది అన్నారు. ఇంకా బాక్సింగ్, వాలీబాల్, ఫుట్ బాల్ టోర్నమెంట్లు, త్వరలో రెండో సారి టార్గెట్ బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. ఈ టోర్నమెంట్ విజయ వంతంగా నిర్వహించాం అన్నారు. యశ్వంత్ బాబు 27 వ జయంతి వేడుకలలో భాగంగా బహుమతి ప్రదానోత్సవం నిర్వహించాం అన్నారు. ప్రముఖ సినీ హీరో కంచర్ల ఉపేంద్ర బాబు మాట్లాడుతూ, క్రికెట్ టోర్నమెంట్ దిగ్విజయంగా జరగడం అన్నయ్య కూడా శంతోషపడతారు అన్నారు. తన తండ్రి, సీపీ భావాలు కలవడం వల్లనే ఆయనను ముఖ్య అతిథిగా ఆహ్వానించాము అన్నారు. క్రీడాకారులు కి ఇటువంటి టోర్నమెంట్లు ప్రోత్సాహం ఇస్తాయి అన్నారు.ఇరు జట్ల క్రీడాకారులను ఈస్ట్ ఏ సి పి లక్ష్మణ మూర్తి పరిచయం చేసు కున్నారు. క్రాంతి లెవెన్ జట్టు మొదట్ బ్యాటింగ్ చేసి 62 పరుగులు చేసింది. తరువాత బ్యాటింగ్ చేసిన వాల్తేరు లెవెన్ జట్టు వికెట్లు ఏమి నష్టపోకుండా 63 పరుగులు చేసి విజేతగా నిలిచింది. విజేతలకు నగదు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమంతో పాటు కిరణ్మయి నృత్య అకాడమీ విద్యార్థులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంచర్ల అచ్యుతరావు సమక్షంలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న సీపీ చేతుల మీదుగా విజేతలకు, టీం సభ్యులకు బహుమతులు అందజేశారు. అక్టోబర్ 20 వ తేదీన టోర్నమెంట్ మొదలవ్వడం తెలిసిందే. మొత్తం 24 జట్లు కింద 450 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. విజేత జట్టు వాల్తేరు జట్టుకు రూ.1.20 లక్షలు ప్రైజ్ మనీ, ట్రోఫీ అందజేశారు. రన్నర్ జట్టు క్రాంతి లెవెన్ జట్టుకు రు.60 వేలు, తృతీయ బహుమతి గెలుచుకున్న కాశిం లెవెన్ జట్టుకు రూ. 30 వేలు అందజేశారు.డ్రీమ్ జట్టు ఆటగాడు నాగ రాజు,పవన్ బెస్ట్ బ్యాట్స్మన్, బెస్ట్ బౌలర్ రమేష్, బెస్ట్ ఫీల్డర్ గోపి , ఇంకాసాయి అవార్డులు అందుకున్నారు.విశాఖ సౌండ్స్ అండ్ లైట్స్ టీమ్ కి ద్వితీయ బహుమతి కింద రూ.10వేలు, డూ ఆర్ డై జట్టు కి ప్రథమ బహుమతి కింద రూ.20 వేలు అందజేశారు. ఈ నెల 25 వ తేదీన జరిగే వైజాగ్ స్టేట్ ప్రీమియర్ లీగ్ లోగో ను సీపీ ఆవిష్కరించారు. ప్రైజ్ మనీ కింద రూ.5లక్షలు వుంటుందని, పోటీలు అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం లో జరుగుతుంది అని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే, ఏపీ వాలి బాల్ టోర్నమెంట్ కూడా జరుగుతుంది అన్నారు. అతిథులు, టోర్నమెంట్ కి సహకరించిన వారిని శాలువ, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ఉపకార్ ట్రస్ట్ మేనేజర్ సుధీర్ కుమార్, సభ్యులు అరుణ, అనిత, పద్మ, ఎస్ ఎస్ ఎల్ వి క్రియేషన్స్ మేనేజర్ నాగ, తదితరులు పాల్గొన్నారు.



## పేదలకు వరం సీఎం సహాయనిధి..కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో సీ.ఎం.ఆర్. ఎఫ్ చెక్కులు మంజూరు

కల్వకుర్తి నవంబర్ 3 వార్త మిర్రర్ ప్రతినిధి:- ఆరోగ్యశ్రీ లో లేని వైద్య సేవల ఖర్చులు భరించలేని పేదలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం లాంటిదని కె.ఎన్.ఆర్ యూవసేన జిల్లా నాయకుడు విజయ్ రాథోడ్ అన్నారు. ఆదివారం అమనగల్లు మండలం మేడిగడ్డ తాండ గ్రామపంచాయతీ లో అనారోగ్యంతో భాద పడుతున్న గ్రామానికి చెందిన వాడిత్యవత్.పట్టి కు మంజూరైన రూ"15000 మరియు వాడిత్యవత్ దేవియా కి మంజూరైన రూ "15000 బాధితులకు చెక్కును అందచేశారు.ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ పేదలకు వరం సీఎం సహాయ నిధి అని,పేద ప్రజల ఆరోగ్యం గురించి అలోచించే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అన్నారు.తన దృష్టికి వచ్చిన ప్రతి ఎల్,ఓ,సిని, సీఎం సహాయ నిధి చెక్కులు గాని మన కల్వకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి గారి సహకారంతో భాధితులకు స్వల్ప వ్యవధిలోనే చెక్కులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నరేష్, కౌశిక్, సంతోష్,రమేష్,విజయ్,పీర్యా, పాండు తదితరులు పాల్గొన్నారు



## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే బాలు నాయక్

డిండి నవంబర్ 03 వార్త మిర్రర్ :

డిండి మండల పరిధిలోని శాంతి గుండెం గ్రామానికి చెందిన చింతపూడి ఇందిరా భాస్కర్ రెడ్డి కుమారుడి వివాహా మహోత్సవ వేడుకల్లో భాగంగా నేడు హైద్రాబాద్ లోని ఇంజాపూర్ వి ఎమ్ అర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహా మహోత్సవ వేడుకల్లో పాల్గొని,నూతన దంపతులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్. ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి,నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఆర్థిక సాయం చేసిన పూర్వ విద్యార్థులు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 03

చౌటుప్పల్ మండలం పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి శివాజీ ఇటీవల రోడ్డు ప్రమాదంలో తీవ్రమైన గాయాలు కావడం జరిగింది. గాయపడిన స్నేహితునికి మేమున్నాము అని ముందుకొచ్చిన 2009 -2010 పదవ తరగతి స్నేహితులు అందరు కలిసి ఆనగంటి శివాజీ కి 14000 రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. స్నేహితులు మాట్లాడుతూ నీ ప్రతీ కష్టంలో నీ మిత్ర బృందం తోడుగా ఉంటుంది అని భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో బర్రె నరేందర్,గుడ్డేటి జ్యోతిబాస్, ఊదరి శేఖర్,బోయ రాజేష్, బర్రె సాయి,బోయ భాష,బోయ సైదులు, పల్లె నరేష్, అంతటి జగన్, అంతటి కార్తిక్, కడగంచి మహేష్, వెలిజాల కార్తిక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.



## చిన్న కొండూర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలరాజు ఎన్నిక

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 03

చౌటుప్పల్ మండలం,చిన్న కొండూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన కమిటీ ఎన్నికను ఆదివారం ఏర్పాటు చేశారు. నూతన అధ్యక్షులుగా బక్క కిషన్ ప్రధాన కార్యదర్శిగా తీగుళ్ల బాలరాజు ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన కార్యదర్శి తీగుళ్ల బాలరాజు మాట్లాడుతూ.... ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వారి సమస్య పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ తనను గుర్తించి గ్రామ ప్రధాన కార్యదర్శిగా ఎంపిక చేసినందుకు గాను మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి, మండల కమిటీకి, గ్రామ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు ఈ కమిటీలో ఉపాధ్యక్షులుగా డొప్ప అంజయ్య ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ సర్పంచులు చింతపల్లి వెంకటరెడ్డి, బక్క శ్రీనాథ్, ఉప సర్పంచ్, తీగుళ్ల చంద్రయ్య, వార్డ్ మెంబర్లు గడ్డం సత్తి, దోర్నాల శ్రీనివాస్ , గండని నరసింహ, తీగుళ్ల శీను, బాలకృష్ణ, తిగులు నరసింహ ,మల్లేశం, స్వామి, అమీర్, గణేష్, సాయి ,శివ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## సంబరంగా సదర్ ఉత్సవాలు

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి నవంబర్ 03 చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం రాత్రి యాదవుల సదర్ సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. రామ్ నగర్ కాలనీలో పాక సంజీవ, పాక చిరంజీవి యాదవ్ ఆధ్వర్యంలో సదర్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.సదర్ లో దున్నపోతుల ఆట అందరిని అలరించాయి. మున్సిపాలిటీ కేంద్రంనుంచి అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాం నగర్ కాలనీ నుండి శాంతినగర్ మీదుగా చిన్న కొండూరు వరకు సదర్ ర్యాలీ అర్ధరాత్రి వరకు కొనసాగింది పోలీసుల బందోబస్తుతో సదర్ కార్యక్రమాన్ని నిర్వాహకులు విజయవంతంగా కొనసాగించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఎస్సై యాదగిరి గౌడ్, చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు మోగుదాల రమేష్ గౌడ్, కాంగ్రెస్ నాయకుడు కంచరకుంట్ల రామ్ రెడ్డి, యాదవ సంఘం నాయకుడు శ్రీనివాస్ యాదవ్ , తదితరులు పాల్గొన్నారు.





## నూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 3:( వార్త మిర్రర్)నారాయణపురం గ్రామానికి చెందిన దేశగోని కృష్ణ గౌడ్- రమ్య గార్ల కూతుర్లు నిత్యశ్రీ,వర్ణిక,కుమారుడు మేధాంష్ గౌడ్ లనూతన పట్టు వస్త్ర అలంకరణ మహోత్సవము కార్యక్రమంలో నారాయణపురంలోని జైహింద్ ఫంక్షన్ హాల్లో పాల్గొన్న నారాయణపురం మండలకాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి మరియు కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు జక్కిడి చంద్రారెడ్డి మరియు దేశగోని కృష్ణ మిత్రులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు



## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత పుట్టపాక కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో

సంస్థాన్ నారాయణపూర్ నవంబర్ 3:( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సిఎంఆర్ఎఫ్ చెక్కు,జోకు చంద్రం 25000,ఇరవై అయిదు వేల,రూపాయలు చెక్కును పుట్టపాక కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజం సత్యనారాయణ,మార్కండేయ,పిట్ట కృష్ణ,దేప ప్రవీణ్ రెడ్డి,గజం సత్యనారాయణ,గంజి వెంకటేశ్వర్లు, గాజుల వెంకటయ్య,కానుగుల వెంకటేష్, రావిరాల సత్యనారాయణ,సూరపల్లి హరిబాబు, బాతరాజు లక్ష్మణ్,గంజి కిషోర్,ఆందోజు కర్ణాకర్,బయ్య శేఖర్,కర్నాటి అరవింద్, తదితరులు పాల్గొన్నారు.



## ఫుట్ ఓవర్ వంతెన ఏర్పాటు చేయాలి అంబేద్కర్ సేన ఆధ్వర్యంలో ఎంపీ కి వినతి పత్రం

మందమర్రి నవంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి

పట్టణంలోని యాపల్ ప్రాంతంలో జాతీయ రహదారిపై ప్రజల సౌకర్యార్థం ఫుడ్ ఓవర్ వంతెన ఏర్పాటు చేయాలని ది నేషనల్ అంబేద్కర్ సేన నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం పట్టణంలో పర్యటించిన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పట్టణంలో జాతీయ రహదారి ఏర్పాటు వలన ఎర్రగుంటపల్లి, యాపల్, రామాలయం, పోచమ్మ బస్తీ, అంగడి బజార్, సెగ్యం బస్తీ వాసులకు బెల్లంపల్లి, కాగజ్ నగర్, ఆసిఫాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లడానికి రోడ్డు దాటడానికి ఇలాంటి సౌకర్యం లేదని తెలిపారు. దీనివల్ల ప్రజలు, మహిళలు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణీ స్త్రీలు, విద్యార్థులు, ప్రయాణాలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుంగపిండి రాజేష్ కుమార్, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు పసుపునూటి రమేష్, జిల్లా ముఖ్య సలహాదారులు తుంగపిండి రాము, జిల్లా కోఆర్డినేటర్ గోర్కాటి సురేష్, మండల అధ్యక్షుడు జూల శ్రీనివాస్, పట్టణ ప్రధాన కార్యదర్శి కొలిపాక సాంబయ్య, మండల ప్రధాన కార్యదర్శి దూడపాక శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# తెలంగాణలో చివరి ఓసి సీఎం రేవంత్ రెడ్డి మాత్రమే, తర్వాత బీసీలదే రాజ్యాధికారం

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న జోస్యం

మిర్యాలగూడ నవంబర్ 3:-( వార్త మిర్రర్ ప్రతినిధి) తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి చివరి ఓసి సిఎం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్ ఆఖరి ఎమ్మెల్యేనని మిర్యాలగూడలో ఇకముందు కుట్రలు కుతంత్రాలు చెల్లవు, ఆఖరి ఓసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అని తీన్మార్ మల్లన్న జోస్యం చెప్పారు. నల్లగొండ జిల్లా మిర్యాలగూడ పట్టణం ఎన్ఎస్పి క్యాంపు రాజీవ్ గాంధీ స్టేడియంలో ఆదివారం సాయంత్రం 4 గంటల నుండి రాత్రి 9 వరకు జరిగిన బిసి గర్జన సభలో ఆయన మాట్లాడుతూ దామర చర్ల మండలంలో డిప్యూటీ సిఎం, మంత్రుల కార్యక్రమం పెట్టింది బిసి గర్జనను విఫలం చేయడానికేనన్నారు. తీన్మార్ మల్లన్న పని తనం నచ్చుకుంటే వెంటనే రాజీనామా చేస్తా. పని తనం మంచిగా లేదంటే ఈ క్షణం రాజీనామా చేస్తానన్నారు. పిడికెడు మంది లేనోల్లు ఓసి ఎమ్మెల్యేలను రాజకీయ సమాధి చేస్తాను. బిసి గుర్రాలు జాడించి కొడితే గల్లంతు అవుతారన్నారు. తమిళనాడు అసెంబ్లీలో 8 మంది ఓసిలు, మిగిలిన వారంతా బిసిలే ఉన్నారన్నారు, ఆ పరిస్థితి తెలంగాణలో రావాలన్నారు. విద్యార్థుల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. 119 సభలు పెడతామన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులకు బిసిలు అండగా ఉంటారన్నారు. నరేంద్ర మోడీ కులగణన చేస్తారా కుర్చీ వదులుకుంటారా లేదా అని ప్రశ్నించారు. ప్రాజెక్టుల పేర ప్రజల సొమ్ము చేసుకుంటున్నారన్నారు. సభ వేదికకు తీన్మార్ మల్లన్న తదితరులను ఓపెన్ టాప్ జీపులో ర్యాలీగా బిసి నేత టీ.అర్జున్ ఆధ్వర్యంలో తీసుకు వచ్చారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బీసీలు ఐక్యంగా ఉండి తమ హక్కులను సాధించుకోవడంలో ఐక్యమత్యంగా ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఐఎఎస్ మాజీ అధికారి చిరంజీవులు, రజిని, ప్రొఫెసర్ లక్ష్మణ్, వెంకట్ రాజులు, పుట్ట మల్లన్న,




కుమారస్వామి శాసనమండలి మాజీ వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, మాజి ఎమ్మెల్సీ పూల రవీందర్, ఆకుల లలిత, చెరుకు సుధాకర్, వట్టే జానయ్యయాదవ్, పిల్లి రామరాజు యాదవ్, విద్యుత్ ఉద్యోగుల బిసి నేత ప్రేమ్ కుమార్, పెద్ది శ్రీనివాస్ గౌడ్, కోల సైదులు, మారం శ్రీనివాస్, ఎ.నాగార్జున చారి, పుప్పాల సత్యం, ఈశ్వరచారి, జయరాజు పాల్గొన్నారు.


# ప్రతి ఒక్కరూ కుటుంబ సర్వే అధికారులకు సహకరించాలి

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి నవంబర్ 3కాంగ్రెస్ పార్టీ పేదవారికి, అట్టడుగువర్గాల వారికి అండగా ఉంటుందన్న సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా మనం కష్టపడాలి.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే పైన జగిత్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో ఆదివారం రోజున జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..రాష్ట్రంలో ఎంత మంది పేదవారు ఉన్నారు,అర్హులైన ఎంత మంది పేదవారికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతున్నాయి,వంటి తదితర అంశాలపై స్పష్టమైన సమాచారం కొరకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగుతుందని,ఇట్టి కుటుంబ సర్వే ఈ నెల 6వ తేది నుండి ప్రారంభంకావడం జరుగుతుందని, అధికారులె నేరుగా ఇంటి ఇంటికి వచ్చి ఆ కుటుంబానికి సంబంధించిన వివరాలను సేకరించడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ అధికారులకు సహకరించి ఖచ్చితమైన వివరాలను ఇవ్వాలని, దాని వల్ల భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత పొందే అవకాశం ఉంటుందనీ, కాంగ్రెస్ పార్టీ పేదవారికి, అట్టడుగువర్గాల వారికి అండగా ఉంటుందన్న సంకేతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్ళే విధంగా మనం కష్టపడాలని, ప్రతి కార్యకర్త కష్టసుఖాలో వారికి తోడుగా మేము



ఉంటామని ఈ సందర్భంగా తెలిపారు..అనంతరం రాష్ట్రంలో విద్యార్థులకు కాస్మొటిక్ మరియు మెస్ చార్జీలు పెంచిన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గడ్డి మందు తాగి యువకుని ఆత్మహత్య



మందమర్రి నవంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని అంగడి బజార్ కి చెందిన కోయల్కర్ భరత్ (28) గడ్డి మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. భారత్ శనివారం గడ్డి మందు తాగి, ఆత్మహత్యయత్నానికి పాల్పడగా, అది గమనించిన అతని కుటుంబ సభ్యులు వెంటనే మంచిర్యాలలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రికి, అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లగా, అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందాడు.మృతుని కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు భారత్ బిటెక్ పూర్తి చేసి, సాఫ్ట్ వేర్ ఉద్యోగం కోసం పలుమార్లు ఇంటర్వ్యూ వరకు వెళ్లి, ఎలాంటి ఉద్యోగం రాకపోవడంతో మనస్థాపం చెంది, ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. ఇట్టి సంఘటనపై మృతుని బాబాయి కోయల్కర్ మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు.




## బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతున్న కంఠమహేశ్వర స్వామి దేవస్థానం

సంస్థాన్ కారంపూర్ నవంబర్ 3 :( వార్త మిర్రర్) నారాయణపురం మండల కేంద్రం శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం లో నవంబర్,15,16,17 తేదీల్లో బోనాల పండుగ నిర్వహిస్తున్నారు.ఈ సందర్భంగా దేవాలయాన్ని సుందరంగా ముస్తాబు చేస్తున్నారు.ఈ సందర్భంగా దేవస్థానం అధ్యక్షులు రాపర్తి కరుణాకర్ గౌడ్,మాట్లాడుతూ గౌడ కుల బాంధవులు గ్రామ ప్రజలు ఈ బోనాల జాతరలో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం సభ్యులు తదితరులు,పాల్గొన్నారు.



## జీవన్ ప్రమాణ్ కు దరఖాస్తు చేసుకోవాలి

మందమర్రి నవంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి సింగరేణిలో ఉద్యోగ విరమణ పొందిన కార్మికులందరూ ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం సైతం నవంబర్ మాసంలోనే పెన్షన్, సిపిఆర్ఎంఎస్ మెడికల్ కార్డు రెన్యువల్ కోసం లైవ్ సర్టిఫికెట్ (జీవన్ ప్రమాణ్) కు దరఖాస్తు చేసుకోవాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) బ్రాంచ్ అధ్యక్షుడు ఎస్ వెంకటస్వామి, ఏరియా కార్యదర్శి అల్లి రాజేందర్ లు ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జీవన్ ప్రమాణ్ కు దరఖాస్తు చేసుకొని పక్షంలో ప్రతి నెల వచ్చే పెన్షన్ ఆగిపోతుందని, కార్పొరేట్ ఆసుపత్రుల్లో వైద్యం సహాయం అందకుండా ఇబ్బందులు కలిగించే విధంగా ఉంటాయని సూచించారు. ప్రతి ఒక్క రిటైర్డ్ ఉద్యోగి, వారి భార్య ఇద్దరు వారి ఆధార్ కార్డులు, బ్యాంకు పాస్ బుక్ లు, పెన్షన్ ఆర్డర్ కాపీ లు తీసుకొని, స్వయంగా దగ్గర్లో ఉన్న మీసేవ, ఇంటర్నెట్ కేంద్రాలకు వెళ్లి జీవన్ ప్రమాణ్ ను రెన్యువల్ చేసుకోవాలని సూచించారు.

## కార్మికుల అనుమతితోనే చందా రికవరీ చేయాలి



మందమర్రి నవంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి

సింగరేణి యాజమాన్యం కార్మికుల అనుమతి లేకుండా వేతనాల నుండి యూనియన్ చందా పేరిట డబ్బులు ఎలా రికవరీ చేస్తారని, కార్మికుల అనుమతితోనే చందా రికవరీ చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి మంద నరసింహారావు ఆదివారం ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం గుర్తింపు సంఘానికి కొంతమంది కార్మికుల వారి అనుమతులు లేకుండా అక్టోబర్ నెల వేతనం నుండి ఒక్కొక్కరికి 500 రూపాయల చొప్పున టెంపుల్ రికవరీ కోడ్ 1835 పై వేతనాన్ని రికవరీ చేసినట్లుగా తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. కార్మికుని అనుమతితో అతని జీతం నుండి యూనియన్ చందా కొరకు 1875 యూనియన్ కోడ్ మీద రికవరీ చేయాలే తప్ప కార్మికుల అనుమతి లేకుండా టెంపుల్ కమిటీ కోడ్ 1835 పేరిట రికవరీ చేయడం యాజమాన్యానికి తగదన్నారు. కార్మికుల రికవరీకీ సంబంధించిన ఆథరైజేషన్, స్టేట్మెంట్ తో సరిచూడకుండా, వేతనాల నుండి డబ్బులు రికవరీ చేయడం సరైన పద్ధతి కాదని, దీనికి యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలన్నారు. ఎవరైతే ఆథరైజేషన్ రికవరీ కొరకు అనుమతించలేదో యాజమాన్యం పూర్తి తనిఖీ చేసుకొని, వారందరికీ ఆ మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి విషయాలలో పారిశ్రామిక సంబంధాలు దెబ్బతిని, ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత సింగరేణి యాజమాన్యంపై ఉందని తెలిపారు.

## 6న యాదాద్రి దివ్య క్షేత్రానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

### - అభివృద్ధి పనులు పరిశీలించి వై టి డి ఏ మాస్టర్ ప్లాన్ పనులకు శంకుస్థాపనలు చేయనున్న సీఎం .?



యాదాద్రి వార్త మిర్రర్ (గణేష్ సాగర్)యాదగిరిగుట్ట: ఈ నెల 6న యాదగిరిగుట్టకు సీఎం రేవంత్ రెడ్డి రానున్నట్లు సమాచారం. సీఎం 6వ తేదీన యాదాద్రి శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని అభివృద్ధి పనులను పరిశీలించేందుకు వస్తున్నట్లు తెలిసింది. (వై టి డి ఏ) యాదాద్రి టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ మాస్టర్ ప్లాన్ పనులకు శంకుస్థాపనలు కూడా చేస్తారని తెలుస్తుంది ఈ సందర్భంగా ఆదివారం ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హెలిప్యాడ్, ఆలయ పరిసరాలను పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండొద్దని అధికారులను ఆదేశించారు.




## ప్రయాణికుల సౌకర్యార్థం సిమెంట్ బెంచీల ఏర్పాటు

### - లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ చైర్మన్ సోత్కు సుదర్శన్

మందమర్రి నవంబర్ 3: వార్త మిర్రర్ ప్రతినిధి పట్టణంలోని పాత బస్టాండ్ ప్రాంతంలో ప్రయాణికుల సౌకర్యార్థం ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ ఆఫ్ మందమర్రి ఆధ్వర్యంలో 12 సిమెంట్ బెంచీలను ఏర్పాటు చేయడం జరిగిందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ సోత్కు సుదర్శన్ తెలిపారు. ఆదివారం పట్టణంలోని పాత బస్టాండ్ లో బెంచీలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుదర్శన్ మాట్లాడుతూ, 12 సిమెంట్ బెంచీలలో తొమ్మిది పాత బస్టాండ్ లో ఏర్పాటు చేయగా మిగిలినవి మున్సిపల్ కార్యాలయం ఎదురు గల బస్టాప్ సమీపంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ప్రపంచ వ్యాప్తంగా 210 దేశాలలో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందని, వికలాంగులకు కృత్రిమ అవయవాలు పంపిణీ చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిక్ ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ కొట్ల అనిత, లయన్స్ క్లబ్ మందమర్రి అధ్యక్షుడు కొక్కుల మధు, కార్యదర్శి సోత్కు రత్న జానకి, మొదటి ఉపాధ్యక్షుడు పెండ్యాల గౌతం చారి, సభ్యులు కొక్కుల కేదారి, మొగల్ రమేష్, ఎండి నిజాం, నోముల ఉపేందర్ గౌడ్, ఎండి హఫీస్, చంద్రయ్య, జక్కుల శేఖర్, ఉదయ్ రాజు, కొమురయ్య, ఎండి సుకూర్ రమేష్ లు పాల్గొన్నారు.